# మోకిలా గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చిట్టెంపల్లి శేఖర్

**- తీర్మానం చేసిన మోకిలా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంధ్ర సత్యం**

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**

శంకర్ పల్లి మండలం మోకిల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌంధ్ర సత్యం నేత ృత్వంలో చిట్టెంపల్లి శేఖర్‌ను పార్టీ తరఫున ఏకగ్రీవంగా సర్పంచ్ అభ్యర్థిగా శుక్రవారం ప్రకటించారు. మోకిల గ్రామంలో జరిగిన ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు హాజరయ్యారు. శేఖర్ ప్రజాసేవా అనుభవం, నాయకత్వ సామర్థ్యం, గ్రామ అభివృద్ధిపై చూపిన ఆసక్తి అన్ని వర్గాల నుంచి ప్రశంసలను అందుకుందని పార్టీ అధ్యక్షులు గంధ్ర సత్యం తెలిపారు. పార్టీ



వక్తలు, కార్యకర్తలు కులమతాలకు మించిన ఐక్యతను నిలుపుకుని, గ్రామం సమగ్రంగా అభివ ృద్ధి చెందాలని, శేఖర్ నేత ృత్వంలో పౌర సంక్షేమ కార్యక్రమాలు ముందుకు సాగాలని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో శేఖర్ భవిష్యత్తులో చేపట్టబోయే పాఠశాలలు, రోడ్లు, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, యువతకు అవకాశాలు, మహిళల సంక్షేమం వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది. కార్యకర్తల ఉత్సాహం, ప్రజల సానుకూల స్పందనతో శేఖర్ అభ్యర్థిత్వానికి అనుకూల వాతావరణం స్పష్టంగా ఏర్పడినట్లు మోకిల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గంధ్ర సత్యం అభిప్రాయం వ్యక్తం చేశారు.

# మహాత్మా జ్యోతీ రావ్ పూలే కు నివాళులు అర్పించినా లక్ష్మీ రెడ్డి, శిరీష సోమశేఖర్ రెడ్డి





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 135 వర్ధంతి సందర్భంగా సైనిక్ పురి చౌరస్తాలో గల పూలే విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, డివిజన్-2 ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి, కార్యదర్శి కుమార స్వామి మరియు వివిధ డివిజన్ల నాయకులు కార్యకర్తలు మరియు తిరుపతయ్య సేవా సమితి ఆర్గనైజర్లు అవినాష్, యాట భాస్కర్, మల్లేష్ వంశరాజ్,సురేందర్,రహీం పాల్గొన్నారు.

# కేశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి రావ్ పూలే 135 వ వర్ధంతి నివాళులు.





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం ఎ ఎస్ రావ్ నాగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ నాయకత్వం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి సందర్భంగా సైనికపురి చౌరస్తా లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొత్త అంజి రెడ్డి ,పజ్జురి పావని రెడ్డి, పాకాల రాజు,అజీజ్ పాత కోటి రామలింగం ,స్టేట్ ఓబీసీ కన్వీనర్ ,ముదిగౌండ, లింగస్వామి ,శ్రీకాంత్ రెడ్డి అల్లూరయ్య ,బి నరసింహ టి,సందీప్ గౌడ్, ఆదినారాయణ, రవి ,శ్రీనివాస్ జిఎస్ఎన్ రావు యాదగిరి రెడ్డి, ఇబ్రహీం పీరా, అల్లా బక్షి హుస్సేన్ ,వల్లి పద్మ, ఎస్ఎం ఇబ్రహీం,వివి సత్యనారాయణ మరియు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దొంగను పట్టుకున్న పోలీసులు

**- 11 లక్షల చోరీ సొత్తు రికవరీ.. నిందితుడి అరెస్టు : సీఐ రంగా కృష?**





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :**

ఈ నెల 25 వ తేదీన తూప్రాన్ పట్టణంలో ని ఓ ఇంట్లో చోరీ చేసి విలువైన వస్తువులు దొంగలించిన నిందితుడిని తూప్రాన్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. సిఐ రంగా కృష? తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం ఉదయం స్థానిక నర్సాపూర్ రోడ్డు లోని హైవే బ్రిడ్జి వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా వెళ్తున్న నిందితుడు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నం చేయగా పోలీసులు అతన్ని పట్టుకుని తనిఖీ చేయగా నిందితుడి వద్ద బంగారం, వెండి, నగదు, వాచ్ లు లభించాయి. అనంతరం విచారించగ తూప్రాన్ లో చోరీ చేసినట్లు తెలిపాడు.నిందితుడిది నర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట గా గుర్తించారు. దొంగలించిన సొత్తు ను అమ్మకానికి వెళ్తూ పోలీసులకు చిక్కాడు నిందితుడి నుండి 7 తులాలు బంగారం, 37 తులాల వెండి, రెండు విలువైన రెండు వాచ్ లు, 20వేల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఎస్సై శివానందం, సిబ్బంది కృష?, దుర్గేష్, గోవర్ధన్,రాజు పాల్గొన్నారు.

# దుండిగల్ లో దీక్షా దివస్ కార్యక్రమం

**- మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ కార్యకర్తలకు, నాయకులకు ఆఆహ్వానం**





**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా 29/ 11/ 2025 రోజున ఉదయం 10:00 గంటలకు దుండిగల్ గండి మైసమ్మలోని (తెలంగాణ భవన్) బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించే దీక్ష దివస్ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి విచ్చేస్తున్నారు .కావున ఈ యొక్క కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు వివిధ హోదాలో ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరనీ చామకూర మల్లారెడ్డిమాజీ మంత్రివర్యులుమేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యుల క్యాంపు కార్యాలయం పిలుపు మేరకు అందరూ హాజరు కావాలని జవహర్ నాగర్ నాయకులు ఒక ప్రకటనలో తెలుపారు.

# జ్యోతి రావ్ పూలే కు బిజేపీ నాయకుల 135వ వర్ధంతి నివాళులు

**- పూలే ప్రజాభవన్ లో వినతి పత్రం అందించినా జవహర్ నాగర్ బీజేపీ నాయకులు**

**- ఇకనైనా 58,59 జీవో లతో ఇంటి నిర్మాణ అనుమతులు ఇవ్వండి.**

**- దళారుల నుండి జవహర్ నాగర్ ప్రజలను కాపాడండి**

**కప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్లోని ప్రజావాణిలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, కాప్రా మండలంలో దాదాపు 30 సంవత్సరాలుగా నివసిస్తూన్న, 318 ఎకరాల గ్రామ కంఠంలో ఇల్లు కట్టుకునే వారికి ఇంటి పర్మిషన్ ఇప్పించాలని, కొత్త హౌస్ టాక్స్ తీసుకొని మరియు ఇల్లు, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయం కల్పించాలని జ్యోతిబాపూలే ప్రజావాణిలో కంప్లీట్ ఇవ్వడం జరిగింది.2015 సం లో అప్పటి బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రభుత్వం 58, 59 జీవో పేరుతో దాదాపు 7 ఏడు కోట్ల రూపాయలు జవహర్ నగర్ ప్రజల నుంచి వసూలు చేసి ఇప్పటికి వాటిపై ఎటువంటి స్పందన లేదని, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు కాంగ్రెస్ నాయకులకు జవహర్ నగర్ ప్రజా సమస్యలపై, మరియు జవహర్ నగర్ అభివ ృద్ధిపై ఎటువంటి చిత్తశుద్ధి లేదు అని జవహర్ నాగర్ బీజేపీ నాయకులు అన్నారు.జవహర్ నగర్ దాదాపు 30 సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మరియు మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ గా మారిన ఇప్పటికీ ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వకపోవడం చాలా బాధాకరం. జవహర్ నగర్ లో ఇల్లు నిర్మించే వారికి ఇంటి పర్మిషన్ ఇవ్వకపోవడం వల్ల అటు ప్రభుత్వానికి రెవెన్యూపరంగా నష్టం జరుగుతుంది. నష్టం






జరగడమే కాకుండా పేదవారికి ఎటువంటి న్యాయం జరగడం లేదు మరియు 58 ,59 జీవో కు చాలన్లు కట్టినా కూడా ఇల్లు కట్టుకునే వాళ్లకు పర్మిషన్ ఇవ్వకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంది అని అన్నారు. రెసిడెన్షియల్ జోన్ లో లేదు అని మున్సిపల్ అధికారులు చెప్పడం బాధాకరం, మరియు దీనికి అదును చేసుకొని కొంతమంది నాయకులు, దళారులు మీరు నిర్మించుకునె ఇల్లు కూలిపోకుండా ఉండాలంటే లక్షలు చెల్లించాలని మధ్యలో బేరాలు చేస్తూ ధనవంతులు అవుతున్నారు తప్ప పేదవారి కి మాత్రం ఎటువంటి న్యాయం జరగడం లేదు అని , పేద వాళ్లు ఇల్లు నిర్మించుకోవాలంటే దళారులకు లక్షల్లో డబ్బు చెల్లించాల్సినా పరిస్థితి ఈ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కలుగచేస్తుంది అని జవహర్ నాగర్ పశ్చిమ శాఖ ఖాళీకోటా కమలాకర్, రాష్ట్ర ఓబీసీ అధికార ప్రతినిధి రంగుల శంకర్ అవేదన వ్యక్తం చేశారు. 2020 వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉన్నవాళ్లే కె ఇంటి పర్మిషన్ ఇస్తామంటే,2025 సంవత్సరం లోపు ఉంటే వాళ్ల పరిస్థితి, ఇక్కడ నివసించే వారి పరిస్థితి ఏంది ? అని ప్రభుత్వన్నీ, మున్సిపాలిటీ అధికారులను ప్రశ్నించారు.2020 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లేకపోతే వాళ్ళు ఇల్లు కట్టుకోవద్దా.దాదాపు మూడు లక్షల మంది ప్రజలు నివసించే జవహర్ నగర్ లో యువతకు ప్లేగ్రౌండ్, పార్క్ నిర్మాణం లేకపోవడం చాలా బాధాకరం, దురద ృష్టకరం కావున అధికార ప్రభుత్వం దీనిపై సరియైన న్యాయవిచారణ చేసి జవహర్ నగర్ లో ఇల్లు పర్మిషన్ ఇవ్వడం మరియు రిజిస్ట్రేషన్లు చేయడం వల్ల అటు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది మరియు ఇటు పేదవాడు ధైర్యంగా ఇంటి నిర్మాణం చేసుకోగలుగుతాడని తమరితో మనవి చేస్తున్నాము అని బీజేపీ పార్టీ నాయకులు మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజాభవన్ లో వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో రంగుల శంకర్ నేత రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి ముత్యం సుజాత, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ బీజేవైఎం అధ్యక్షులు రాము నాయక్, ప్రధాన కార్యదర్శులు వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు కొంపెల్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

